# ప్రజాశక్తి

శనివారం 24 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

# వైసిపిలో మళ్లీ మార్పులు

- మచిలీపట్నం ఎంపి ఇన్చార్జిగా బాడిగ రామకృష్ణ !
- అవనిగడ్డలోనే సింహాద్రి రమేష్ బాబు !!

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా బాడిగ రామకృష్ణను రంగంలోకి దించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. పార్టీ ప్రతినిధి బృందం బాడిగతో చర్చించినట్లు తెలిసింది. బాడిగ సైతం సుముఖత వ్యక్తం చేశారనే ప్రచారం సాగుతోంది. త్వరలోనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి సమక్షంలో బాడిగ వైసిపి కండువా కప్పుకుంటారని తెలిసింది. తాజా రాజకీయ పరిణామాల్లో వైసిపి మచిలీపట్నం సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరి జనసేనలో చేరారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమి అభ్యర్థిగా పోటీ చేయడానికి బాలశౌరి సన్నాహాలు చేస్తున్నారు. వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ ఇన్చార్జిగా ఆ పార్టీ అవనిగడ్డ సిట్టింగ్ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్‌బాబు పేరును ప్రకటించింది. ఆయన స్థానంలో అవనిగడ్డ అసెంబ్లీ ఇన్చార్జిగా సింహాద్రి చంద్రశేఖర్‌ను వైసిపి అధిష్టానం నియమించింది. అయితే ఆయన వయసు రీత్యా తాను పోటీ చేయలేనని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించారు. తన స్థానంలో తన కుమారుడు రామ్‌చరణ్‌కు అవకాశం కల్పించాలని కోరారు. కానీ ఇప్పటి వరకు సింహాద్రి చంద్రశేఖర్‌గానీ, ఆయన కుమారుడు రామ్‌చరణ్‌గానీ అవనిగడ్డ నియోజకవర్గానికి రాలేదు. ఈసారి ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని వారు నిర్ణయించుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈనేపథ్యంలోనే సింహాద్రి రమేష్‌ను అవనిగడ్డ ఇన్చార్జిగా కొనసాగించనున్నట్లు తెలిసింది.

**బాలశౌరికి ధీటైన అభ్యర్థి కోసం వైసిపి అన్వేషణ**

టిడిపి – జనసేన కూటమి తరపున బరిలో దిగే అవకాశం ఉన్న వల్లభనేని బాలశౌరికి ధీటైన అభ్యర్థిని రంగంలోకి దించడానికి వైసిపి కసరత్తు చేస్తోంది. ప్రజల్లో సానుకూలత ఉన్న అభ్యర్థులను గుర్తించేందుకు ప్రయత్నిస్తోంది. ఐప్యాక్ టీం సర్వే, స్థానిక నాయకుల సూచనలను పరిగణలోకి తీసుకుని మాజీ ఎంపి బాడిగ రామకృష్ణతో చర్చలకు వైసిపి అధిష్టానం ఓ బృందాన్ని పంపినట్లు తెలిసింది. 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన బాడిగ రామకృష్ణ... 2009లో స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఎంపిగా ఉన్న సమయంలో సౌమ్యుడిగా పేరు సంపాదించారు. కేంద్రాన్ని ఒప్పించి పలు రైళ్లను మచిలీపట్నం వరకు పొడిగించడానికి, మచిలీపట్నం- రేపల్లె కోస్తా లింకు రైలు మార్గం డిపిఆర్‌ను తయారు చేయించడానికి బాడిగ కృషి చేశారు. ఈ క్రమంలో బాడిగ అభ్యర్థిత్వం వైసిపి గెలుపునకు దోహదపడుతుందని అధిష్టానం భావిస్తున్నట్లు తెలిసింది.

విజయవాడ లెనిన్ సెంటరులో రైతు, కార్మిక సంఘాల ధర్నాలో నేతలు

# రైతాంగ వ్యతిరేకి బిజెపిని సాగనంపుదాం

## బ్లాక్ డేలో రైతు, కార్మిక సంఘాల నేతలు

కేంద్ర కిసాన్ సంయుక్త మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన బ్లాక్ డే విజయవంతంగా ముగిసింది. ఢిల్లీ, హర్యానాల్లో రైతులపై బిజెపి ప్రభుత్వాల దమనకాండకు వ్యతిరేకంగా చేపట్టిన బ్లాక్‌డేలో భాగంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, నందిగామ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా మచిలీపట్నం, గుడివాడ, పోరంకి, ఉయ్యూరు, బంటుమిల్లి ప్రాంతాల్లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన నిరసనలు వ్యక్తం చేశారు. విజయవాడ లెనిన్ సెంటర్లో "మోడీ హటావో దేశ్‌కి బచావో, రైతుల ప్రాణాలు తీస్తున్న మోడీ డౌన్‌డౌన్, బిజెపి రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి" అంటూ పెద్దఎత్తున నినదించారు. మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులపై బిజెపి ప్రభుత్వ దమనకాండను ఖండిస్తున్నామని పలు కార్మిక, రైతు సంఘాల నేతలు చెప్పారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

కృష్ణాజిల్లా గుడివాడలో నిరసన తెలుపుతున్న కార్మిక, రైతు సంఘాల నేతలు

# ఎన్నికల విధులకు పోలీస్ యంత్రాంగం సిద్ధం

## ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) :** త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల విధులకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని ఏలూరు రేంజ్ ఐజి జి.అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు ఈనెల 6 నుండి 20 తేదీ వరకు నిర్వహించిన మొబలైజేషన్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. మచిలీపట్నంలోని ఎఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన డీ మొబలైజేషన్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఏఆర్ సిబ్బంది విధి నైపుణ్యాలకు మరింత మెరుగులు దిద్దేలా ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందన్నారు. అలాగే ఎఆర్ సిబ్బంది సంక్షేమానికి పలు చర్యలు తీసుకుంటూ వివిధ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్‌సి అద్నాన్, అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) జి.వెంకటేశ్వరరావు, అడిషనల్ ఎస్‌పి (ఎఆర్) డి.ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ల ప్రారంభం

(వార్తలు లోపలి పేజీలో)

మధురానగర్‌లో జరిగిన పాదయాత్రలో సిపిఎం నేతలు, కార్యకర్తలు వార్త 4లో

# ధరలు పెంచిన పాలకులను దించుతాం...

● సెంట్రల్ నియోజకవర్గ ప్రజల స్పష్టీకరణ ● 'సిపిఎం జన శంఖారావం'కు విశేష స్పందన

# గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు

**హాజరుకానున్న 24,373 మంది అభ్యర్థులు**

**జిల్లాలో 54 పరీక్షా కేంద్రాలు**

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ఈనెల 25న జరిగే గ్రూప్– 2 పరీక్షలకు అధికార యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఈ ఏర్పాట్లపై ఆర్‌డిఒ బీహెచ్.భవానీ శంకర్ అధికారులతో నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో చర్చకు వచ్చిన వివరాల ప్రకారం... స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) ఆదివారం ఉదయం 10.30 నుంచి 1.30 గంటల వరకు జరుగుతుంది. జిల్లాలో 24,373 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 26 రూట్లను ఏర్పాటు చేశారు. 26 మంది సీనియర్ జిల్లా స్థాయి అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.దూరప్రాంతాల నుండి అభ్యర్థులు ఆయా రూట్లలో ఏపీఎస్ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నారు.


ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

విద్యార్హత: ఇంటర్, ఆ పైన..

విలేకరులు కావాల్సిన కేంద్రాలు:

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- పామర్రు
- నాగాయలంక
- గూడూరు
- కృత్తివెన్ను
- నందివాడ

ప్రాథమిక అర్హతలు :
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

నందిగామలో...



జగ్గయ్యపేటలో...

# రైతాంగ వ్యతిరేకి బిజెపిని సాగనంపుదాం

## బ్లాక్ డేలో రైతు, కార్మిక సంఘాల నేతలు

**ప్రజాశక్తి-విజయవాడ:** కేంద్ర కిసాన్ సంయుక్త మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం బ్లాక్ డే నిర్వహించారు. విజయవాడ లెనిన్ సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమంలో రైతు సంఘాలు, ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్‌టియు, ఏఐసీసీటియు నేతలు, కార్మికులు పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న వారిపై అత్యంత క్రూరంగా దాడి చేసి, పలువురు రైతులతో పాటు ఒక యువరైతు మరణానికి కారణమైన ఘటనను కార్మిక, రైతు సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మూడు రైతు నల్ల చట్టాలను రద్దు చేసిన సందర్భంలో కనీస మద్దతు ధర, విద్యుత్ సవరణ చట్టం ఇతర ముఖ్యమైన డిమాండ్లపై మోడీ ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాలైనా అమలు చేయకపోవడం తగదని చెప్పారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించడమే దీనికి కారణమని పేర్కొన్నారు. కొద్ది రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ హామీల అమలు కోసం శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తున్న రైతులతో చర్చించి సమస్య పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై దాడి చేయడం అన్నదాతలను అవమానించడమేనని చెప్పారు. ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాలలో యుద్ధ భూమిని తలపించేట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం హేయమన్నారు. స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించినంత మాత్రాన సరిపోదని, ఆయన సిఫార్సులను అమలు చేసి రైతాంగం సమస్యలు పరిష్కరించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరంకుశ పోకడలతో వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు పి.అజయ్ కుమార్, కెఆర్‌కె.మూర్తి, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బయ్య, ఎం.సాంబశివరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.పోలారి, జిల్లా నాయకులు రామకష్ణ, ఏఐయుటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్, ఏఐసిసిటియు జిల్లా నాయకులు ఈశ్వర్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కష్ణయ్య, రాష్ట్ర నాయకులు వై.కేశవరావు, ఎం సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వరరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఏ.కమల, సిఐటియు నాయకులు ఎం సీతారాములు, ఎం శ్రీనివాస్, వి.బి.రాజు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, వివిధ రంగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నందిగామ:** ఢిల్లీలో పోరాడుతున్న రైతాంగంపై బిజెపి ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ నందిగామ గాంధీ సెంటర్లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని కోరుతూ రైతాంగం ఢిల్లీకి శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనపై హర్యానా రాష్ట్రం కానూరి సరిహద్దులో హర్యానా పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో 24 సంవత్సరాల శుభ్ కరణ్ సింగ్ మృతిచెందడం దురదష్టమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెరుకుమల్లి పిచ్చియ్య, ఆళ్ల వెంకటరమణ, ఖాసిం, షేక్ మౌలాలి, కట్టా చామంతి, అంజి, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపీనాయక్, లాజరు, పుల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

**పెనుగంచిప్రోలు:** కనీస మద్దతు ధర కొరకు రైతులు పోరాటం చేస్తున్న వారి పట్ల కేంద్ర ప్రభుత్వ మొండివైఖరిపై పెనుగంచిప్రోలులో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, రైతు సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు ఉద్యమానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ గౌస్‌మియా, ఎస్ రామనాథం రావెళ్ల శేషు మున్సిపల్ వర్కర్లు ఎలకమ్మ, రంగమ్మ, మార్తమ్మ పాల్గొన్నారు.

# పట్టాలు తప్పిన గూడ్సు రైలు

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** విజయవాడ రూరల్ మండలం రాయనపాడులో గురువారం రాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పింది.

సికింద్రాబాద్ నుండి గ్రానైట్ లోడ్ తో వెళుతున్న గూడ్స్ రైలు రాయనపాడు వద్ద పట్టాలు తప్పడంతో రైల్వే సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఐదు బోగీలు పట్టాలు తప్పడంతో అప్రమత్తమైన రైల్వే సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టింది. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో కొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు.

## ఏటూరులో వైసిపి ప్రచారం

**ప్రజాశక్తి-నందిగామ:** మండలంలోని ఏటూరు గ్రామంలో 'గడపగడపకు -మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించి ప్రతి ఒక్కరినీ కలిసేందుకు, వారి యోగ క్షేమాలతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక ప్రయోజనాలను వివరిచేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టిడిపి మహిళా నేతలు

## ప్రతి ఇంటికీ 'సూపర్ సిక్స్' : టిడిపి

**ప్రజాశక్తి-నందిగామ:** పట్టణంలోని కాకాని నగర్‌లో శుక్రవారం టిడిపి తెలుగు మహిళ నాయకులు మహిళా పథకాలను వివరించే కరపత్రాలను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ మహాశక్తితో రాష్ట్ర మహిళల భవిష్యత్తు పూర్తిగా మారనుందన్నారు. ప్రతి మహిళ స్వశక్తితో ఆర్థికంగా తన కాళ్ల మీద తానే నిలబడాలని ఆలోచించే మహిళా పక్షపాతి చంద్రబాబు అన్నారు.

## మద్యం పట్టివేత

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల్లో తెలంగాణ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠరెడ్డి తెలిపారు. మండలంలోని బలుసుపాడు గ్రామంలో

జరిపిన దాడుల్లో భాగంగా వత్సవాయి మండలం కన్నెవీడు, ఇందుగుపల్లి గ్రామాలకు అక్రమంగా మద్యం తరలిస్తున్న కన్నెవీడు గ్రామానికి చెందిన మొగిలి చందు, ఇందుగుపల్లి గ్రామానికి చెందిన గంధసిరి సరస్వతి, కలకొండి సైదమ్మలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 220 బాటిళ్లను, బైకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై జి.సునీల్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, జ్యోతి, కానిస్టేబుల్ సాయిబాబు, రమేష్ పాల్గొన్నారు.

## వైసిపికి ఎంపిటిసి రాజీనామా

**ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్ల ఒకటో సెగ్మెంట్ ఎంపిటిసి సభ్యుడు మాడుగుల మధుబాబు వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌సి నియోజకవర్గమైన నందిగామలో స్థానిక సంస్థల్లో ఎన్నికైన ఎస్సీ ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం లేకుండా పోయిందన్నారు. కంచికచర్ల ఒకటో సెగ్మెంట్ పరిధిలో తనకు తెలియకుండానే గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. తన సెగ్మెంట్ పరిధిలోనే ఇటీవల తనకు తెలియకుండా వాలంటీర్ల నియామకం చేసి తనను తీవ్రంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మనస్తాపానికి గురై వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరచాలి : ఎంఇఓ

**ప్రజాశక్తి-తిరువూరు:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని తిరువూరు మండల విద్యాశాఖ రెండో అధికారి చదల రామకృష్ణ సూచించారు. యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఇటీవల పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన 'ప్రజ్ఞా వికాస్' టాలెంట్ టెస్టు విజేతలకు తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రజ్ఞా వికాస్ పరీక్ష సన్నాహకంగా సహాయపడుతుందని తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూల్స్ నుంచి 420 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, మండల స్థాయిలో మొదటి మూడు బహుమతులతో పాటు ఆయా పాఠశాలల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కూడా బహుమతులు అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్‌నాయక్, మండల కార్యదర్శి చెరుకు మోహన్‌కృష్ణ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ఇవి భరతకుమారి, వేముల గాయత్రి, బలగాని వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నేతలు

## ఆర్యవైశ్య సంఘం వాణిజ్య విభాగం ఛైర్మన్‌గా పురుషోత్తం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం వాణిజ్య విభాగం ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తా పురుషోత్తం శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు రాజారావుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివద్ధికి, వర్తక వ్యాపార వాణిజ్య వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని వివరించారు.

# వెయ్యి మందికి టిడ్కో గృహాలు : ఉదయభాను

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** వచ్చే నెల మొదటి వారంలో టిడ్కో గృహ సముదాయంలో మొదటి విడతగా 19 బ్లాకుల్లోని వెయ్యి మంది లబ్ధిదారులకు అందజేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో బ్యాంకర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ నెలాఖరులోగా టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చే లోన్ల ప్రక్రియ పూర్తి చేయాలని బ్యాంకర్లను కోరారు. పొదుపు సంఘాల్లోని ఆర్పీలు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే సోమవారం ఉక్కు కళావేదికలో టిడ్కో లబ్ధిదారుల అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతుల పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్(బాజీ), పట్టణ మహిళా అధ్యక్షురాలు షేక్ మునిహెరా, మెప్మా టెక్నికల్ ఎక్స్‌పర్ట్ రాధ, సిఎంఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### దుకాణాల రెన్యువల్ పత్రాలు అందజేత

ప్రజాశక్తి–జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ కాంప్లెక్స్‌లో రైజింగ్ సన్ బడ్డీ కొట్లు యాజమాన్యం వారి 32 షాపులకు అగ్రిమెంట్ రెన్యువల్ పత్రాలను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి మంత్రి సాంబాని చంద్రశేఖరరావుతో షాపులను ప్రారంభించడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు ఎంతోమంది వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫిజున్నిసా ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర ఎస్టి విభాగం సెక్రెటరీ బద్దు నాయక్, ఎన్టీఆర్ జిల్లా వైసిపి సెక్రటరీ చేరుకుమల్లి రాంబాబు, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగ అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

షాపు రెన్యూవల్ పత్రాలు అందజేస్తున్న ఉదయభాను

# మంచి చేస్తుంటే ఓర్వలేక కొల్లు దూషణలు

- కొల్లు హయాంలో బందరు ప్రజలకు ఒక్క మేలూ జరగలేదు
- మాజీ మంత్రి, బందరు ఎమ్మెల్యే పేర్ని నాని

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి :** బందరు నియోజకవర్గ ప్రజలకు మేలు చేస్తుంటే టిడిపి నాయకులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చూసి ఓర్వలేక, వచ్చే ఎన్నికల్లో ఓటమి పాలవుతామనే భయంతోనే తమ కుటుంబంపై దూషణలకు దిగారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. శుక్రవారం మచిలీపట్నం ఆర్అండ్‌బి గెస్టు హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పేర్ని కుటుంబంపై కొల్లు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. పేదలకు మూడు సెంట్లు ఇళ్ళ స్థలం ఇస్తామని ప్రచారం చేసుకున్న కొల్లు 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలను విస్మరించారన్నారు. కొల్లు రవీంద్ర మామ మంత్రిగా చేసిన సమయంలోనూ బందరు ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. తన తండ్రి పేర్ని కృష్ణమూర్తి హయాంలో బందరులో రెండు వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ జరిగిందని, తన హయాంలో రెండు సార్లు నియోజకవర్గంలో పేదలకు ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేశామన్నారు. 12 గ్రామాల్లోని ఎస్సైన్డ్‌భూముల సాగుదారుల్లో అర్హులైన వారికి చట్ట ప్రకారం పట్టాలు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు మేలు చేసే విషయంలో టిడిపి నాయకుల బెదిరింపులకు బెదిరేది లేదన్నారు. ఈ కాలంలోనే బందరు పోర్టు నిర్మాణం శరవేగంగా సాగుతోందని, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి కావచ్చిందని, మెడికల్ కాలేజీ నిర్మాణం మొదటి దశ పూర్తయిందని తెలిపారు. గతంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి ముడ రుణంగా తీసుకు వచ్చిన నిధుల్లో ఖర్చు చేయకుండా మిగిలి ఉన్న నిధులను సిఎం జగన్ బందరు అభివృద్ధికి కేటాయించారన్నారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైయిన్ల తదితర అభివృద్ధి పనులు బందరులో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ తదితరులు మాట్లాడారు.

### పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన

దొంగ పట్టాలపై కొల్లు రవీంద్ర ప్రశ్నిస్తే.. దొరికిపోయిన పేర్ని నాని ఆగ్రహంతో ఊగిపోతున్నాడని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మాజీమంత్రి కొల్లు రవీంద్రపై పేర్ని నాని చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తూ స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. పేర్ని నాని ఓటమి భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడన్నారు. ఒకపక్క దొంగ పట్టాలిస్తున్నానని ఒప్పుకుంటేనే ఇంకోపక్క దబాయిస్తున్నారని, ఆ పట్టా పేద ప్రజలకు నాలిక గీసుకునే కూడా పనికిరాదు నిజమా కాదా చెప్పాలన్నారు. దొంగ పట్టాలపై స్వయంగా ఫిర్యాదు చేస్తే కనీసం చర్యలు తీసుకోవడానికి ఒక అధికారైన ముందరకు వస్తున్నాడా, ఎంత బెదిరింపులు చేస్తే వాళ్ళు ఇంత భయపడుతున్నారో బందరు ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## ఇన్చార్జి ఎండిఒగా నాగేశ్వరరావు బాధ్యతలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక మండల పరిషత్ నూతన ఇంచార్జ్ ఎంపీడీవోగా వివిఎస్ నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నందివాడ మండలం ఎంపీడీవోగా పనిచేస్తున్న నాగేశ్వరరావు గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంకు ఎంపీడీవోగా ఉత్తర్వులు రావడంతో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎంపీడీవో గా పనిచేసిన దారపు శ్రీనివాస్ లీవ్‌లో ఉన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు కు గుడ్లవల్లేరు కార్యదర్శి ఎజేఎల్ నరసింహారావు, కవుతరం కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు, అంగలూరు కార్యదర్శి ఎలీషా రావు, డోకిపర్రు కార్యదర్శి రమేష్, వేమవరం గోవర్ధన్‌రావు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

విద్యార్థి బాలమురళీకృష్ణను అభినందిస్తున్న దృశ్యం

## సమస్యలపై ఎన్నికల అధికారికి వినతి

**ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం నియోజకవర్గ కేంద్రంలోని గన్నవరం మండల తహసీల్దార్ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఎన్నికల అధికారిణి బి.చంద్రలీల అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి ఓటరు దరఖాస్తుల తాజా వివరాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్ర లీల మాట్లాడుతూ జనవరి 22న నియోజకవర్గం లో ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం 2,77,323 మంది ఓటర్లు ఉన్నారని,మళ్లీ 1942 మంది కొత్తగా నమోదు అయిన ఓటర్లతో కలిపి మొత్తం నియోజకవర్గ ఓటర్లు 2,79,265 మంది ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పలు సమస్య లను వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆమె దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు, గన్నవరం మండల తహసీల్దార్ ఎన్.ఎస్ పవన్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కే. గణేష్ బాబు (కాంగ్రెస్),నాదెండ్ల మోహన్ (బి.జె.పి), కల్లం వెంకటేశ్వరరావు (సి.పి.ఎం), తంగిరాల శ్రీనివాసరావు (టి.డి.పి), వింతా సంజీవ రెడ్డి(ఐ.ఎన్.సి) పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సత్కారం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరే ఇతర రాష్ట్రంలో అమలు జరగటంలేదని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్నారు. స్థానిక పాల కేంద్రం కళ్యాణ మండపంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రజలకు చేరటంలో వాలంటీర్లు ఎనలేని కషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయన రవికుమార్, పాలేటి చంటి, ఎంఈఓ 2 గోపాలరావు, ఎంపీటీసీ సభ్యులు పెనుమాల పూర్ణ కవిత, కార్యదర్శి ఎజేఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** మచిలీపట్నం కష్ణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. శుక్రవారం కళాశాల క్రీడా మైదానంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ వంకర శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని బాలబాలికలు కబడ్డీ, రన్నింగ్, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వాటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కాగా డిగ్రీ ప్రథమ సంవత్సరం బిఏ చదువుతున్న గాజుల మురళీకష్ణ అనే విద్యార్థి ఆత్మహత్యకు సిద్ధమవుతున్న ఒక మహిళను ఆత్మహత్య చేసుకోకుండా పోలీసుల సహాయంతో నిరోధించడంతో నెహ్రూ యువజన కేంద్రం కోఆర్డినేటర్ దావు శ్యాంబాబు మెమెంటో దుశాలువాతో సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు ఎన్సిసి లెఫ్టినెంట్ డా నాగరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వీరకుమారి పాల్గొన్నారు

# కొనసాగుతున్న వీరమ్మతల్లి తిరునాళ్ల

అమ్మవారికి గొర్రెపోటేలు మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

**ప్రజాశక్తి ఉయ్యూరు :** వీరమ్మతిరునాళ్లకు భక్తులు తరలివస్తున్నారు. తిరునాళ్లలో అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకునేందుకు ఉమ్మడి కష్ణాజిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు వస్తున్నారు. పదిహేను రోజులపాటు జరిగే తిరునాళ్లలో శుక్రవారం ఐదవ రోజు కాగా పలుప్రాంతాలనుంచి తరలివచ్చి పొట్టేళ్లు, కోడిపుంజుల, చీర, సారె, డప్పువాయిద్యాలతో అమ్మవారిని దర్శించి మొక్కు చెల్లించుకుంటున్నారు. శనివారం మాఘపౌర్ణమి కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు తరలి వస్తారన్న అంచనాతో ఆలయ కమిటీ, అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

### భక్తులకు ప్రసాదం పంపిణీ

వీరమ్మ తిరునాళ్లలో భక్తులకు ప్రసాదం, తాగునీరు అందజేసేందుకు స్వచ్ఛంద సంస్థ లు, వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమని ఉయ్యూరు పట్టణ ఎస్సై గణేశ్ కుమార్ అన్నారు. మహాలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ అధినేత వెంట్రప్రగడ శేషు ఆధ్వర్యంలో శు క్రవారం భక్తులకు ప్రసాదం పంపిణీ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తిరునాళ్ళకు వస్తున్న భక్తులకు ప్రతి యేటా ప్రసాదం పంపిణీచేసి భక్తులకు సేవచేయడం అదష్టంగా భావించాలన్నారు. శేషు, నాగరాజు తదితరులు పాల్గొని సేవలందించారు

## సహకార సంఘాల నిర్వహణపై అవగాహన

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** మత్స్యవృత్తులవారి ఆర్థిక స్వావలంబన సాధనకు పరస్పరం స్వయం సహాయక సహకార సంఘాలు దోహదపడు తున్నాయని అవనిగడ్డ ప్రాంతీయ మత్స్య అభివద్ధి అధికారి తమ్మలూరు సునీత తెలిపారు. శుక్రవారం నాగాలంకలోని రైతు భరోసా కేంద్రంలో భావదేవరపల్లి ఎం వి కె ఆర్ ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు సహకార సంఘాలు నిర్వహణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎఫ్డిఓ పాల్గొని మాట్లాడారు. వివిధ వృత్తుల వారి సహకార సంఘాలను బలోపేతం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. అందులో భాగంగా మత్స్యకార సంఘాలు సభ్యుల వివరాలను ఆన్లైన్ చేస్తున్నామన్నారు. నాగాయలంక మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు లకనం నాగాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో భావదేవరపల్లి ఎం వి కే ఆర్ ప్రెస్ పాలిటెక్నిక్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ అల్లి ఆశ్రిత, మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు కర్రి కష్ణమూర్తి, బీఎఫ్ఏ జగదీష్ మురళీలు పాల్గొన్నారు.

# సముద్ర స్నానాలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాశక్తి-కోడూరు :** మాఘ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం హంసలదీవిలో సముద్ర స్నానాలకు వచ్చే యాత్రికుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేణుగోపాల స్వామి ఆలయం చుట్టూ శుభ్రం చేయించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పాలకాయతిప్ప కరకట్ట వద్ద నుంచి బీచ్ ఎంట్రన్స్ వరకు రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్లను శుభ్రం చేయించి గుంతలలో చిప్స్ వేసి వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేశారు. బీచ్ వద్ద పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాగర సంగమం వద్ద కష్ణవేణి అమ్మవారి విగ్రహాన్ని దాతల సహకారంతో అధికారులు మరమ్మతులు చేయించారు. పవిత్ర సంఘమం వద్ద సింధు స్నానాల ఏర్పాట్లను డీఎల్పిఓ జ్యోతిర్మయి కోడూరు మండల అధికారులతో కలిసి పరిశీలించారు. కోడూరు నుంచి బీచ్ వరకు ప్రధాన కుడళ్ళలో 150 మంది పోలీస్ సిబ్బందితో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్ తెలిపారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

పోలీసులకు సూచనలిస్తున్న అధికారులు

## ఎర్రన్నాయుడుకు నివాళి

**ప్రజాశక్తి-గుడివాడ :** టిడిపి సీనియర్ నాయకులు ఎర్రన్నాయుడు 67 జయంతిని వెలమ సంఘం నాయకులు బొడ్డు శివశ్రీ, నారాయణల ఆధ్యరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 34వ వార్డులోని ఎర్రం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం నాయకులు మరడాని వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి గగారిన్, కూనపరెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధరలు పెంచిన పాలకులను దించుతాం...

- సెంట్రల్ నియోజకవర్గ ప్రజల స్పష్టీకరణ
- 'సిపిఎం జన శంఖారావం'కు విశేష స్పందన

సమస్యలు తెలుసుకుంటూ... ఆప్యాయంగా పలకరిస్తూ

**ప్రజాశక్తి-విజయవాడ:** ధరలు పెంచిన పాలకులను దించుతామని... ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం నేతలను శాసనసభకు పంపుతామని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలు స్పష్టం చేశారు. సెంట్రల్ నియోజకవర్గంలో సిపిఎం చేపట్టిన 'జన శంఖారావం' రెండో రోజు మధురానగర్ పప్పుల మిల్లు సెంటర్ నుంచి ప్రారంభమైంది. అక్కడ నుంచి పసుపుతోట, కోబ్బరితోట, గవర్నమెంట్ ప్రెస్, ముత్యాలంపాడు, ఇఎస్ఐ హాస్పిటల్, సత్యనారాయణపురం, శివాజీకేఫ్, గాంధీనగర్, ఐలాపురం హోటల్ సెంటర్ తదితర ప్రాంతాల్లో సాగింది. ఈ సందర్భంగా నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ... కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. వివిధ వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు విషయాలను సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. మధురానగర్ పరిసర ప్రాంతాల ప్రజల అభివద్ధిని నేడున్న వైసిపి, గతంలో ఉన్న టిడిపి పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. మధురానగర్ రైల్వే స్టేషన్ వద్ద అండర్ బ్రిడ్జి ఆరేళ్ళుగా పూర్తి కాలేదని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం వల్ల కనీసం ఆటోలు కూడా రావడంలేదని చెప్పారు. పసుపు తోటలో 24 /7 పేరుతో నీటి మీటర్లు బిగించారని, సిపిఎం ఆందోళనతోనే మీటర్లు తొలగించారని తెలిపారు. ఎన్నికలు పూర్తి కాగానే మళ్లీ మీటర్లు బిగించాలని పాలకులు కుట్ర పన్నుతున్నారన్నారు. కాలవ కట్టలపై ఇళ్లు గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో తొలగించాలని ప్రయత్నం చేసినప్పుడు సిపిఎం నేతృత్వంలో పోరాడి ఇళ్లను నిలుపుకున్నామన్నారు. వైసిపి పాలకులు పట్టాలిస్తామని మాటలు చెప్పి మోసం చేస్తున్నారన్నారు. ఇల్ల స్థలాలు చూపకుండా రిజిస్ట్రేషన్ అంటూ దగా చేస్తుందన్నారు. బలవంతంగా చెత్త పన్ను వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ బిల్లులు రెట్టింపయ్యాయని... వంట గ్యాస్‌కు సబ్సిడీ రావడం లేదని... గ్యాస్, పెట్రోల్ ధరలు భారంగా మారాయని ప్రజలు సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

## ఓటుతో పాలకులకు బుద్ధి చెప్పండి : బాబూరావు

రెండో రోజు మధురా నగర్ పప్పుల మిల్ సెంటర్లో డివిజన్ నాయకులు వై.కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో రానున్న ఎన్నికల్లో ప్రజా సమస్యలు పట్టని పాలకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గతంలో, నేడు పని చేసిన వైసిపి, టిడిపి ప్రజా ప్రతినిధులు చేతగాని దద్దమ్మల్లాగా మిగిలారన్నారు. విజయవాడ నగరాన్ని అన్ని విధాలా దగా చేశారన్నారు. ఫ్లైఓవర్లు, అండర్ బ్రిడ్జిలు వారి అసమర్థతకు నిదర్శనంగా మిగిలాయన్నారు. పేదలకు గృహ నిర్మాణంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. కాలవ కట్టలపై ఇళ్ల తొలగింపు తప్ప పేదల సంక్షేమం వీరికి కనపడలేదన్నారు. కమ్యూనిస్టుల హయాంలోనే విజయవాడ నగరం అభివృద్ధి జరిగిందన్నారు. శాసనసభలో ప్రజాగళం వినిపించాలంటే సిపిఎం, కమ్యూనిస్టులు ఉండాల్సిందేనన్నారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ విజయవాడను అభివృద్ధి చేయాలనే ఆలోచన, తీరిక అధికార వైసిపి, టిడిపికి లేకుండా పోయాయన్నారు. ఢిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తామని గొప్పలు చెప్పిన మోడీ...గల్లీ స్థాయి రాజధాని కూడా నేటికీ నిర్మించలేదన్నారు. నగరాన్ని అభివృద్ధికి చిహ్నంగా మార్చుకునేందుకు రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీదేవి, బోయి సత్యబాబు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు వై కష్ణ, కష్ణమూర్తి, పి కృష్ణ, సరోజ, ఝాన్సీ, ఎస్‌కె షకీలా, పి విజయ, బి చిన్న, రాము, ఎం.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

ప్రారంభ సభలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

## గాడ్గే బాబా జయంతి

**ప్రజాశక్తి-విస్సన్నపేట:** వెనకబడిన వర్గాల నిస్వార్థ నాయకుడు, సంఘ సంస్కర్త గాడ్గే బాబా 147వ జయంతి రజక రాష్ట్ర సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో విసన్నపేట అంబేద్కర్ సెంటర్ నందు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలపై నిరసన

**ప్రజాశక్తి-విస్సన్నపేట:** అక్రమ మట్టి తోలకాలు ఆపాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్రమ మట్టి తోలకాలు ఆపాలని వినతిపత్రాన్ని మండల రెవెన్యూ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్‌కె యాసిన్, నందమూరి వెంకటేశ్వరావు, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్యదర్శులు చింతల పండు, తోట వెంకటేష్, పరస సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆధునిక ఉత్పత్తులే లక్ష్యంగా ప్రణాళికలు

### డికాజో, బౌల్ట్ సంస్థల మధ్య ఎంఒయు

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** మారుతున్న జీవన విధానానికి అనుగుణంగా ప్రజలకు అత్యాధునిక సాంకేతిక ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు బౌల్ట్ ప్రతినిధి వరుణ్ గుప్తా చెప్పారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో దక్షిణాదిలో తన మార్కెట్ ను మరింతగా పెంచుకునేందుకు డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బౌల్ట్ సంస్థలు మధ్య ఎంఓయూ జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన ఆఫ్‌లైన్ రిటైల్ నెట్‌వర్క్‌ను దక్షిణాదిలో మరింత బలమైన శక్తిగా మార్చి ఉనికిని చాటుకునేందుకు బౌల్ట్ ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రముఖ వేరబుల్ బ్రాండ్‌గా ఇప్పటికే గుర్తింపు ఉన్న తాము ఎన్నో వినూత్నమైన ఉత్పత్తులను లాంచ్ చేసి దేశ యువతను మెప్పించామన్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా మార్కెట్‌లకు పంపిణీదారు అయిన డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా వ్యూహాత్మక రిటైల్ విస్తరణ చేపట్టామన్నారు. డికాజో సొల్యూషన్స్ డైరెక్టర్లు రహిల్, ఇక్బాల్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వస్తున్న సరికొత్త సాంకేతికతలను అర్థం చేసుకుని మార్కెట్ ఉనికిని మరింతగా విస్తరించుకోవాలనే తమ ఆశలు, ఆశయాలకు అనుగుణంగా ఈ భాగస్వామ్యం ఉందన్నారు. అందుకే తాము బౌల్ట్‌తో కలసి పని చేయనున్నట్లు తెలిపారు.

## 600వ రోజుకు అన్న క్యాంటీన్

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ శుక్రవారం 600 వ రోజుకు చేరింది. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు అన్న క్యాంటీన్లో 1223 మంది కడుపునిండా భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకష్ణ, పద్మనాభుని కుటుంబరావు, కేళి నాగేశ్వరరావు, షేక్ షరీఫ్, ఈమని చిట్టి, దేవులపల్లి రామస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## సమకాలీన సమాజాన్ని అక్షరబద్ధం చేసిన 'అనితరుడు'

### పుస్తకావిష్కరణ సభలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సమకాలీన సమాజాన్ని వాస్తవిక కోణంలో మువ్వా శ్రీనివాసరావు తన కవిత్వంలో ఆవిష్కరించారని పలువురు సాహిత్యవేత్తలు అన్నారు. ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు నాలుగు కవితా సంపుటాల కవిత్వంపై విశ్లేషణల సమాహారం 'అనితరుడు' పుస్తక పరిచయ సభ శుక్రవారం నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో జరిగింది. సాహితీస్రవంతి బాధ్యులు వొరప్రసాద్ అధ్యక్షోపన్యాసం చేస్తూ 'అనితరుడు' పుస్తకం సమకాలీన సమాజపు చరిత్రను నిక్షిప్తం చేసిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ సాహిత్యవేత్తలంతా మువ్వా కవిత్వాన్ని లోతుగా విశ్లేషణ చేశారన్నారు. ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పుస్తకాన్ని పరిచయం చేసి మాట్లాడుతూ మువ్వా కవిగానే గాక వ్యక్తిగా కూడా జీవితనిష్ఠ కలిగినవాడని ప్రశంసించారు. ప్రసిద్ధ కవి ఖాదర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ మార్క్సిస్టు కవిగా నిబద్ధతతో, విశాల అవగాహనతో కవిత్వం రాసి మెప్పించడం అభినందనీయమన్నారు. అరసం నాయకులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అవత్స సోమసుందర్ లాంటి ప్రజాకవుల ప్రశంసలు పొందిన మువ్వా అభినందనీయుడని కొనియాడారు. ఇంకా ఈ సభలో ప్రముఖ సాహిత్యవేత్తలు రావి రంగారావు, గుమ్మా సాంబశివరావు, అరసవిల్లి కృష్ణ, సి.హెచ్. సుశీల, మందరపు హైమవతి, చినుకు రాజగోపాల్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, శాంతిశ్రీ, చలపాక ప్రకాష్, మోహనరాంప్రసాద్, కోసూరి రవికుమార్, కరణం కళ్యాణకృష్ణ, మాల్యాద్రి ప్రసంగించారు. జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు కవి అనిల్ డ్యాని ఆహ్వానం పలుకగా గుండునారాయణ వందన సమర్పణ చేశారు. కవి మువ్వా శ్రీనివాసరావు వ్యాసకర్తలను సన్మానించి 'అనితరుడు' పుస్తకాన్ని అందజేశారు.

మాట్లాడుతున్న సాహితీ స్రవంతి బాధ్యులు వొరప్రసాద్

# బిజెపి దమనకాండపై ఆగ్రహం

● రైతుల ఆందోళనకు మద్దతుగా కొనసాగుతున్న నిరసనలు

మచిలీపట్నంలో...

**ప్రజాశక్తి-గుడివాడ రూరల్ :** హర్యానాలో రైతులు చేస్తున్న ఉద్యమానికి కృష్ణాజిల్లాలోని పలుచోట్ల సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు మద్దతు తెలిపారు. గుడివాడలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. యువ రైతు నాయకులు శుభకరన్ సింగ్ మృతి కి నివాళలర్పించారు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై. నరసింహారావు మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కేంద్రంలో ఉన్నటు వంటి మోడీ ప్రభుత్వం రైతులు మీద చేస్తున్న హింసాత్మక చర్యలను మానుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని, స్వామినాథన్ సిఫారసు కమిటీని అమలు చేయాలని, రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ రైతులపై పోలీసులు బలగాలని ప్రయోగించి బాష్ప వాయువును ఉపయోగించి, రబ్బర్ బుల్లెట్లను ఉపయోగించి , శుభకరన్ సింగు మరణానికి కారణమైనటువంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు ,ఆర్ కొండ, ఎస్ఎఫ్ఐ నాయకులు సమరం ,సమీరు , రైతు నాయకులు సొంటి ఉమామహేశ్వరరావు, తెలుగు రైతు నాయకుడు సుబ్రహ్మణ్యేశ్వర రావు , బండి శ్రీను, యేసయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** పెనమలూరు మండలం పోరంకి సెంటర్లో రైతులకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఆర్టీసీ రిటైర్ సిఐటియు సంఘం రాష్ట్ర నాయకులు అమరేశాస్త్రి మాట్లాడుతూకి ఇచ్చిన మాట మీద కేంద్ర ప్రభుత్వం నిలబడాలని లేని పక్షంలో రైతులు. కార్మికులు మోడీని ఇంటికి సాగనంపుతారన్నారు. సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ గతంలో ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతుల హామీలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చి నేడు రైతులని మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం పెనమలూరు మండలం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, ఐద్వా పెనమలూరు మండలం నాయకురాలు సిహెచ్ భవాని, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం నాయకురాలు దిశ సర రమణమ్మ, ఆర్టీసీ కష్ణాజిల్లా రిటైర్ సంఘం సిఐటియు కార్యదర్శి పోతులూరి శ్రీనివాసరావు, రిటైర్ఆర్టీసీ సిఐటియు నాయకులు రాజేశ్వర, పెనమలూరు మండలం మత్స్యకారుసంఘం సొసైటీ నాయకులు వాటపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) :** న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని ధర్నా చేస్తున్న రైతులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి ఒక రైతు మృతి చెందడానికి బిజెపి కారణమయ్య ందని సిఐటియు కష్ణా జిల్లా కోశాధికారి బి సుబ్రహ్మణ్యం అన్నారు. హర్యానాలో రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కోనేరు సెంటర్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అలాగే హర్యానాలో రైతులు ఉద్యమానికి మద్దతు తెలియజేస్తున్న రైతు నాయకులు శుభకరన్ సింగ్ మతికి నివాళులర్పించారు. ఐఎన్‌టీయుసి నాయకులు చంద్రశేఖరరావు, సిఐటియు కార్యదర్శి సిహెచ్ జయరావు, టి. చంద్రపాల్ ,పి నాగయ్య, యండి యూనస్, డి సత్యనారాయణ, అంబా ప్రసాద్,ఆటో టాటా మ్యాజిక్ కార్మికులు ముఠా కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** మండలంలో లక్ష్మీపురం సెంటర్ లో కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. యువరైతు నాయకులు శుభకరం సింగ్ మతికి నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ గోష్, మండల అధ్యక్షులు మలిశెట్టి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగిశెట్టి చంద్రశేఖర్, బొడ్డు నాగరాజు, దేవదాసు, సిఐటియు నాయకులు కొమ్మలపాటి రవి, పొదిలి వెంకన్న, కౌలు రైతు సంఘం నాయకులు కన్నారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** రైతులపై హర్యానాలో జరిగిన దాష్టికాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉయ్యూరు పట్టణంలో మసీదు సెంటర్ కూడలిలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిరసన నిర్వహించారు. బిజెపి ప్రజా వ్యతిరేక పాలన అంతమందించాలని రైతు సమస్యలపై పోరాడుతున్న రైతులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని చనిపోయిన యువ రైతుకు రైతు సంఘం ఇతర ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె శివ నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి రాజేష్ ఎస్కే ఇస్మాయిల్ , కీర్తి, సుబ్బారావు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో...

పెనమలూరులో...

ఉయ్యూరులో...

సచివాలయం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కొడాలి నాని

## సచివాలయం ప్రారంభం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట జగన్ ప్రభుత్వం అమలు చేసిందని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో నూతన సచివాలయ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అమ్మబడి, ఆసరా, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, విద్య దీవెన, ఆరోగ్యశ్రీ ఇలాంటి అనేక పథకాలు సంపూర్ణముగా ప్రజలకు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెనుమాల పూర్ణ కవిత, కార్యదర్శి ఎజేఎల్ నరసింహారావు, ఎఇ సుబ్బారెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు పాలేటి చంటి, శాయన రవికుమార్, గుదే రవి, కోటప్రోలు నాగు, పురిటిపాటి రామిరెడ్డి, శేషం గోపి, పి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయం మరువలేనిది

**ప్రజాశక్తి పెదపారుపూడి :** దాతల సహాయం మరువలేమని ప్రధానోపాధ్యాయుడు హరి కిషోర్ అన్నారు. శుక్రవారం వెంట్రుప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశ్రాంతి ఉపాధ్యాయుడు నందమూరి సుబ్బారావు బ్యాంకులో పదివేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేశారు. దానిపై వచ్చే వడ్డీ పదవ తరగతి విద్యార్థులకు తెలుగు సబ్జెక్టులో అత్యంత మార్కులు వచ్చినవారికి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దాతను పలువురు అభినందించారు.

## ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందన

**ప్రజాశక్తి - గుడివాడ :** రాష్ట్రస్థాయి సీనియర్ ఖో-ఖో పురుషుల మహిళల ఛాంపియన్షిప్‌కు కృష్ణాజిల్లా జట్లు ఎంపిక అభినందనీయమని కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మడక ప్రసాద్, మద్దినేని సత్యప్రసాదులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్‌పిఎస్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి పోటిలకు ఎంపికైన విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మడకా, మద్దినేనిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖో- ఖో సంఘ ఆధ్వర్యంలో ఈనెల 24 నుండి 26వ తేది వరకు సామర్లకోటలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి ఖో ఖో పురుషుల, మహిళల పోటీలకు కష్ణాజిల్లా పురుషులు పాల్గొనడం జరుగుతుందన్నారు, ఈ పోటిలలో పాల్గొనే క్రీడాకారులకు ఐ కేర్ ప్రైమ్ వెల్త్ సిఎండి, పి.సతీష్ క్రీడా దుస్తులను అందించడం జరిగిందన్నారు. జట్లతో పాటు కోచ్ మేనేజర్లుగా కె.అనురాధ, ఎన్.సుదీర్, పి.ఎన్ సోమేశ్వరరావు, డి.రాజ్‌కుమార్‌లు వ్యవహరిస్తారన్నారు.

ఛాంపియన్ షిప్‌కు ఎంపికైన క్రీడాకారులు

## ఒపిఎస్ అమలు చేయాలని వినతి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** సిపిఎస్ జిపిఎస్ నష్టాలు తెలియపరచి పాత పెన్షన్ విధానం తమ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరుతూ మాజీ ఉపసభాపతి టిడిపి నాయకులు మండలి బుద్ధ ప్రసాద్కు యుటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు ఆధ్వర్యంలో బుద్ధ ప్రసాద్ను కలసి తమ సమస్యను విన్నవించుకొనగా ఆయన తక్షణమే స్పందించి చంద్రబాబు నాయుడుకి దీనిపై లెటర్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, ఎల్ సుభాషిని, అవనిగడ్డ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జీవేంద్రరావు, బి శివరామకష్ణ, నాగాయలంక మండల ప్రధాన కార్యదర్శి బి సాంబశివరావు, మోపిదేవి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ స్వామి, చల్లపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి కే రవీంద్ర, ఘంటసాల మండల శాఖ ప్రధాన కార్యదర్శిలు సునీత ముమ్మనేని శ్రీనివాసరావు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొవ్వ శివకుమార్ ఎం రత్నగిరి రావు సొసైటీ డైరెక్టర్ డైరెక్టర్స్ ఓలేటి రమేష్ ఆర్ శ్రీనివాసరావు బి బుజ్జి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ ప్రసాద్కు వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

# చిన్నాపురంలో కెడిసిసిబి బ్రాంచ్ ప్రారంభం

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామంలో శుక్రవారం కెడిసిసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి యువనాయకుడు పేర్ని కష్ణమూర్తి (కిట్టు)తో కలసి కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చిన్నాపురం బ్రాంచ్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రూ .96 లక్షల నిధులతో కొత్త బ్రాంచ్‌ను నిర్మించడం జరిగినదని రైతులు,సిబ్బంది బ్యాంక్ అభివద్ధికి కషి చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంఖస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శాంప్రసాద్,బ్యాంకు మేనేజర్ అశోక్ బాబు,ఫణి కుమార్,బ్యాంక్ డైరెక్టర్స్ గడివేసి పెద్ద వెంకయ్య (బాల యేసు) పడమట సుజాత. మాజీ

ఎంపీపీ తోట శ్రీదేవి. కష్ణాజిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ జన్ను రాఘవరావు, గ్రామ ఇంచార్జి జంపాన సుబ్రహ్మణ్యం, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అంకమ్మతల్లి గ్రామోత్సవం

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ :** బాపులపాడు మండలం బిళ్లనపల్లిలో వేంచేసిన అంకమ్మతల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిసున్నారు. అర్చకులు వేణుశర్మ ఆధ్వర్యంలో గంగాస్నానంతో ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మేళతాళాల మధ్య అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఇంటి ముంగిటకు వచ్చిన' అమ్మవారికి మహిళలు వారపోసిహారతులతో స్వాగతం పలుకుతూ పసుపుకుంకుమలు సమర్పించారు. ఆలయకమిటీ సభ్యులు కొండపావులూరి వెంకట బాబూరావు, తులసీ రాంప్రసాద్, హేమంత్కుమార్, మోహన్కు మార్లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కొండాలమ్మను దర్శించుకున్న డిఐజి

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మ వారిని శుక్రవారం ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి అశోక్ కుమార్ దర్శించు కున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను శాలువా మరియు అమ్మవారి ప్రతిమతో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆలయ ఆర్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

డిఐజికి అమ్మవారి ప్రతిమ అందిస్తున్న దృశ్యం

# స్థానిక సంస్థల ఆర్థిక లోటును భర్తీ చేయాలి : టిపిఎ

**ప్రజాశక్తి - విజయవాడ :** స్థానిక సంస్థలకు ఏర్పడే ఆర్థిక లోటును భర్తీచేయాలని 4వ రాష్ట్ర ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం తిరస్కరించటం పట్ల టాక్స్ పేయర్స్ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పుష్పహోటల్ సెంటర్ రెడ్‌సర్కిల్‌లోని బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.సాంబిరెడ్డి, ఎం.వి.ఆంజనేయులు మాట్లాడారు. 2020-2025 కాలంలో ఈ ఆర్థిక లోటు పంచాయితీ రాజ్ సంస్థలకు రూ.26,975 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ.13,568 కోట్లు, మొత్తం స్థానిక సంస్థలకు లోటు రూ.40,543 కోట్లుగా ఉండబోతోందని రాష్ట్ర 4వ ఆర్థిక సంఘం అంచనా వేసిందని వారు పేర్కొన్నారు. ఈ లోటును పూడ్చటంకోసం రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం నుండి పంచాయితీ రాజ్ సంస్థలకు ఏటా 6.5 శాతం చొప్పున, పట్టణ స్థానిక సంస్థలకు ఏటా 3.26 శాతం చొప్పున ఇవ్వాలని ఆర్థిక సంఘం సిఫార్సు చేసిందని పేర్కొన్నారు. ఈ సిపార్సులను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించడం వల్ల ప్రజలపై పన్నుల భారాలు పడతాయని పేర్కొన్నారు. తద్వారా ప్రజలపై విధిస్తున్న పన్నులు, వసూలు చేస్తున్న ఛార్జీలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు. ఈ భారాలను నివారించాలంటే స్థానిక సంస్థల ఆర్థిక వనరుల లోటు పూడ్చాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సంఘంతో సంబంధంలేకుండా ఎన్నికల అనంతరం పూర్తిస్థాయి బడ్జెట్తో సహా రాష్ట్ర బడ్జెట్లో స్థానిక సంస్థలకు 40 శాతం నిధులు కేటయించాలని డిమాండ్ చేశారు.

## పోలింగ్ శాతం పెంపునకు 'స్వీప్' : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్లను చైతన్యపరచడం-భాగస్వామ్యం చేయడం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం క్యాంపస్ అంబాసిడర్స్ (పాఠశాలలు, కళాశాలలు) వర్క్‌షాప్ నగరంలోని కలెక్టరేట్‌లో జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రారంభించి మాట్లాడుతూ గత ఎన్నికల్లో విజయవాడ అర్బన్ నియోజకవర్గాల్లో తక్కువ ఓటింగ్ శాతం నమోదైందని, ఈ నేపథ్యంలో ఇప్పుడు 85 శాతానికి పైగా ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంతో స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంకా ఓటు నమోదుకు ఉన్న సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈస్వీప్ నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు, డీవైఈవో కేవీఎన్ కుమార్, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. కె.రమేష్ పాల్గొన్నారు.

## కార్మిక, రైతు సంఘాల నిరసన

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** రైతులపై కేంద్ర ప్రభుత్వ దమణకాండను ఖండిస్తూ మున్సిపల్ వర్కర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్లో నిరసన చేపట్టారు. యూనియన్ నాయకులు, కార్పొరేటర్ బి సత్యబాబు, సర్కిల్ అధ్యక్షులు కొండ మహేష్, రవణమ్మ, లక్ష్మీ కుమారి, సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న యు.ఎ.నేతాజీ తదితరులు

## కాంగ్రెస్ సీనియన్ నేత ఉప్పులేటి ప్రసాదరావు జయంతి

**ప్రజాశక్తి - హనుమాన్‌జంక్షన్ :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఉప్పులేటి ప్రసాదరావు 99వ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. బాపులపాడు మండలం బండారుగూడెం, బాపులపాడు గ్రామాల్లో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. బండారుగూడెంలో ఉప్పులేటి ప్రసాదరావు, పుష్పరాగం దంపతులకు విశ్రాంత ఐటి కమిషనర్ ఉప్పులేటి దేవీప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే బాపులపాడులోని ఆ దంపతుల విగ్రహాలకు ఎన్‌జిఒ నేత యు.ఎ.నేతాజీ, రిటైర్డ్ పాస్టర్ యు.సుందర ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు సత్యప్రసాద్, మేరుగు ప్రకాశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రసాదరావు దంపతుల సమాధులను పుష్పాలతో అలంకరించి నివాళులర్పించారు.

## త్వరలో మధురానగర్ ఆర్‌యుబి పూర్తి : కమిషనర్

**ప్రజాశక్తి - విజయవాడ :** మధురానగర్‌లో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ త్వరలో రైల్వే అండర్ బ్రిడ్జిని ఈనెలాఖరులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, రైల్వే శాఖ సమన్వయంతో త్వరగా పనులు పూర్తి చేస్తోందని తెలిపారు.


### మహారాజా శ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**EP 65/23 OS 70/2020**

Bitween:
రాయల శ్రీనివాసరావు ..... డిహెచ్ఆర్
మరియు
సామంతపూడి సత్యనారాయణసూరి
Rtd SBI Employee .... జెడిఆర్
సన్నాఫ్ నంబులయ్య, వయస్సు 62 సం॥లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర, పాత తిరువూరు, తిరువూరు, పి.జెసి.జెసి తిరువూరు.

పై నెంబరు గల ఇపి పిటిషన్‌లో జెడిఆర్ కు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అందుకొనక పోవుటచే సదరు కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఆర్డరు జారీ చేసియున్నారు. సదరు జెడిఆర్ ది.01-04-2024 వ తేదీ ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తమ అక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల వారి పరోక్షమున సదరు ఇ.పి కోర్టు వారు తీర్మానించెదరు అని మీకు యిందు మూలముగా తెలియజేయుటమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
**యన్. రమేష్ బాబు,**
తిరువూరు **అద్వకేట్,తిరువూరు.**
ది.22-02-2024 సెల్ : **9440481796**

### ప్రకటన
ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవంతి లో ఇనుప సామాగ్రిని ది.5-3-2024వ తేదీన వేలంపాట వేయబడును. ఆసక్తి కలిగిన వారు పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
**వైద్యాధికారి, ప్రాదమిక ఆరోగ్య కేంద్రం, వీరులపాడు.**
సెల్.: **7330835815** (Doctor garu)

### ప్రకటన
ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **సలికిటి తిరుపత్మ,** W/o : **సలికిటి ఏసురత్నం, వయస్సు** : 36 సం॥లు, **నివాసం** : డోర్ నెం. 29-251, ఆర్.సి.యమ్, న్యూకాలనీ, కొండపల్లి గ్రామము, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం, సబ్ రిజిస్ట్రారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలములోని కొండపల్లి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కొండపల్లి గ్రామ ఆర్.యస్.నెం. 385/3రు దాఖలా పైన తెలిపిన విధముగా కోలా సరోజిని గారికి సంక్రమించిన య.0-56 సెంట్లులో యీరోజున మీకు విక్రయించిన మీ స్వాధీన పరిచిన ప్లాట్ నెం.7గా, **డాక్యుమెంట్ నెం. 871/2013** గల స్థలమునకు హద్దులు :**తూర్పు:** ఉయ్యాల బాబు గారి భూమి- అ.19-6లు, **దక్షిణం** : ప్లాట్ నెం. 8 దాఖలా ముక్కు ప్రసాద్ రావు గా౹ఇ ఆస్తి - అ.87-6లు, **పడమర** : పుంత దారి - అ.20-6లు, **ఉత్తరం** : ప్లాట్ నెం.6 దాఖలా ఏమిశెట్టి అనీల్ కుమార్ గారి ఆస్తి- అ.87-0లు.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-I, HYDERABAD**
**C.C. NO. 326 OF 2023**

BETWEEN:
Mrs. Sushila Bai ...COMPLAINANT
AND
Radha Krishna Toyota and another ... OPP. PARTIES

To
M/s. Radha Krishna Toyota Represented by Mr. M. Srinivas 4-151, NH-5, Prasadampadu, Vijayawada – 521108.

The above consumer complaint has been filed by the complainant herein against you and the said case is now posted to 07.03.2024 for your appearance. You are, therefore, directed to appear before the Honourable Commission on the above date at 10.30 AM either in person or through counsel, failing which the matter will be heard and decided on merits based on the available records in your absence.
**// BY ORDER OF HONOURABLE COMMISSION //**

**S. NAGESH REDDY**
**M.R.B. MANIKANDAN**
ADVOCATES
F.NO. 101, SAAIPRIYA APTTS
JAFFER ALI BAGH, SOMAJIGUDA
HYDERABAD – 82.
PH.NO. 8247528715

### గ్రామపంచాయతీ కార్యాలయం, తేలప్రోలు
ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా
**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం. 17/2024** **తేది : 21-02-2024**

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, తేలప్రోలు గ్రామపంచాయతీ యొక్క ఈ దిగువ షెడ్యూలు తాలూకా పనులు నిర్వహించుటకు సీల్డ్ టెండర్లు ది.27-02-2024 ఉదయం 11 గం.లకు ఏజెన్సీ / కాంట్రాక్టు నుండి కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీలు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు అప్పటి వరకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో సీల్ టెండర్లు తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు షెడ్యూలులో ధరావత్ చెల్లించి టెండర్లలో పాల్గొనవలెను. ధరావత్ చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు పంచాయతీ కార్యాలయంలో పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | సంఖ్య | కాలము | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | శానిటేషన్ సిబ్బంది | 14 | 01-04-2024 | |
| 2. | మంచినీటి సరఫరా నిర్వహణ | 5 | నుండి | |
| 3. | వీధి దీపముల రిపేరు నిర్వహణ | 1 | 31-03-2025 | రూ.20,000/- |
| 4. | ట్రాక్టర్ డ్రైవర్ | 1 | వరకు | |
| 5. | నిచ్చెన మోయుటకు స్వీపరు | 1 | | |
| 6. | పైపులైన్ ఫిట్టర్ | 1 | | |
| 1. | 1) మంచినీటి సరఫరా సామాగ్రి | | | రూ.5,000/- |

**నోట్ :**
1. పంచాయతీ వారిచే తయారు చేయబడిన షెడ్యూల్ షరతులు వగైరా పంచాయతీ కార్యాలయంలో పొందగలరు.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి నెలకు ఒక పర్యాయం సొమ్ము చెల్లించబడును.
3) కార్మికులకు విధిగా ప్రతినెలా పేమెంట్ చేయవలెను.
4) వేజిబోర్డు నిర్ణయించిన వేతనము చెల్లించు పద్ధతిపై టెండరు దాఖలు చేయవలెను మరియు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ. సౌకర్యంలు వర్తింపు చేయవలెను.
5) వేజ్‌బోర్డు నిర్ణయించిన వేతనము చెల్లించు పద్ధతిపై టెండరు దాఖలా చేయవలెను. అట్లు దాఖలు చేయని టెండర్లు తిరస్కరించబడును.
6) కార్మికులకు బట్టలు, చెప్పులు, సబ్బులు, కొబ్బరినూనె ఏజెన్సీ / కాంట్రాక్ట్ వారు ఇవ్వవలెను.
7) ట్రాక్టర్ డ్రైవర్లు టెండరు దారులు హెవీ లైసెన్స్ కలవారై యుండి జిరాక్స్ కాపీ జతపరచవలెను.
8) గ్రామపంచాయతీ సూచించిన ప్రదేశంలో మాత్రమే చెత్త డంపింగ్ చేయవలెను.
9) విధుల నిర్వహణలో ఏ విధమైన ఆలస్యం జరిగిన యెడల ఏ విధమైన నోటీసు ఇవ్వకుండా టెండరు రద్దు పరచవలెను.
10) పారిశుధ్య పనుల నిర్వహణలో 70% పురుషులు, 30% మహిళలు వుండవలెను.
11) గతంలో పనిచేసిన వర్కర్లకి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- వర్రే కృపాకుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తేలప్రోలు.

### గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రొద్దుటూరు
**టెండరు ప్రకటన**

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ప్రొద్దుటూరు గ్రామపంచాయతీకి ఈ క్రింది వివరించిన పనులు చేయుటకు గాను ఆసక్తి గల వారి నుండి ది. 29-02-2024వ తేదీ ఉదయం 11-00 గం.ల నుండి 12-00 గం.ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారి నుండి సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

| వ.నెం. | పని వివరము | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | శానిటేషన్ సిబ్బంది-7 | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | రూ.1000/- |
| 2. | ఎలక్ట్రీషియన్-1 | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | రూ.1000/- |
| 3. | పంపు ఆపరేటర్-2 | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | రూ.1000/- |
| | టోటల్-10 | | |

నోట్ : 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యత మేరకు చెల్లింపులు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) టెండర్లు స్వీకరించుటకు, నిరాకరించుటకు ఏ కారణము లేకుండా రద్దు చేయుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- శ్రీమతి ఈడే శివనాగలక్ష్మి
సర్పంచ్
గ్రామపంచాయతీ, ప్రొద్దుటూరు

సం/- శ్రీ కె.కూర్మారావు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ప్రొద్దుటూరు.

### గ్రామపంచాయతీ కార్యాలయం, గురివిందపల్లి
**టెండర్ ప్రకటన**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, గురిందపల్లి గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు పనిచేయుటకు సీల్డు టెండర్లు ది.27-2-2024వ తేదీ మధ్యాహ్నం4-00 గం.ల వరకు గురివిందపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ క్రింది సంతకం చేసినవ వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 4-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లును స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరాలు | పోస్టుల సంఖ్య | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | మోటారు ఆపరేటర్ | 1 | 01-04-2024 నుండి 31-03-2025 | 500/- |
| 2. | స్వీపరు | 2 | 01-04-2024 నుండి 31-03-2025 | 500/- |
| 3. | ఎలక్ట్రీషియన్ | 1 | 01-04-2024 నుండి 31-03-2025 | 500/- |

సం॥ ఉమ్మడిశెట్టి ఉదయభాస్కర్‌రావు
సర్పంచ్
గురివిందపల్లి గ్రామపంచాయతీ.

సం॥ బి.సుభాష్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గురివిందపల్లి గ్రామపంచాయతీ.

### గ్రామపంచాయతీ కార్యాలయం, ఐలూరు
**టెండర్ ప్రకటన**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, ఐలూరు గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు పనిచేయుటకు సీల్డు టెండర్లు ది.27-2-2024వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల వరకు ఐలూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ క్రింది సంతకం చేసినవ వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లును స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరాలు | పోస్టుల సంఖ్య | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | మోటారు ఆపరేటర్ | 3 | 01-04-2024 నుండి 31-03-2025 | 500/- |
| 2. | స్వీపరు | 1 | 01-04-2024 నుండి 31-03-2025 | 500/- |
| 3. | ఎలక్ట్రీషియన్ | 1 | 01-04-2024 నుండి 31-03-2025 | 500/- |

సం॥ పిరాటి సుజాత
సర్పంచ్
ఐలూరు గ్రామపంచాయతీ.

సం॥ బి.సుభాష్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
ఐలూరు గ్రామపంచాయతీ.

# గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై జెసి సమీక్ష

మాట్లాడుతున్న జెసి గీతాంజలి శర్మ

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ఈనెల 25వ తేదీన గ్రూప్-2 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష విజయవంతంగా నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. శుక్రవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపర్నెంట్లు, లైజన్ అధికారులు, రూట్ అధికా రులతో జాయింట్ కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుందని, ఆబ్జెక్టివ్ టైప్ లో ఉంటుందన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 17, 241 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణకు జిల్లాలో మొత్తం 51 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు (గుడివాడ డివిజన్లో 17, ఉయ్యూరు డివిజన్లో 14, మచిలీపట్నం డివిజన్లో 20 కేంద్రాలు) జెసి తెలిపారు. 51 మంది లైసెన్ అధికారులు, 51 మంది చీఫ్ సూపర్నెంట్లు, 22 మంది రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తగిన ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. కేంద్రాల వద్ద అత్యవసర మందులు, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష హాళ్లలో సీసీటీవీ కెమెరాలు శనివారం సాయంత్రంలోగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష హాల్లోకి మొబైల్ ఫోన్ అనుమతించకూడదని, వాటిని ముందుగా కేంద్రాల వద్ద భద్రపరిచే సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రం లోనికి ఉదయం 10.15 దాటిన తరువాత అనుమతిం చకూడదని, కావున అభ్యర్థులు గమనించి ముందుగానే పరీక్షా కేంద్రం చేరుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పి (అడ్మిన్) జి. వెంకటేశ్వరరావు, మచిలీపట్నం ఉయ్యూరు రాజు రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎం వాణి, డి రాజు, ఎంపీ సీఈవో వీర్ల జ్యోతిబసు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి : టిడిపి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలోని అధికారులకు ఎన్నికల విధులు కేటాయించ కుండా పక్క రాష్ట్రం నుండి అధికారులను రప్పించి ఎన్నికల సజావుగా జరిగే విధంగా చూడాలని ఎన్నికల సంఘానికి టిడిపి నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధికారప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం మీద ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం నివేదిక సమర్పిస్తే ఆంధ్రప్రదేశ్లో ఐఎఎస్ అధికారులు మాత్రం ఇసుక తవ్వకాలు జరగడం లేదని రిపోర్టు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పాపవినాశనం గ్రామంలో నిత్యం వెయ్యింబవళ్లు ఇసుక తవ్వకాలు జరుగుతుంటే పట్టించుకోవాల్సిన అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో నిత్యం జరిగే అక్రమ ఇసుక తవ్వకాలలో అవనిగడ్డ ఎమ్మెల్యే రమేష్ బాబు వాటా ఎంత అని ప్రశ్నించారు. అందువల్ల రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలోని అధికారులను ఎన్నికల విధులు కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు, బచ్చు రఘునాథ్, మేడికొండ విజయ్, కొట్టే విజయ్, మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు

## అమీనాపురంలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వ ప్రభుత్వమని పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పత్తేలంక, అమీనాపురం గ్రామాల్లో గడప గడప కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి సంక్షేమ పాలన గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ, సొంటి వెంకటేశ్వరరావు, అమీనాపురం మాజీ ఎంపీటీసీ పోరంకి శివ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి జటావత్‌రెడ్డి : పాటూరు

**ప్రజాశక్తి ఘంటసాల :** ప్రజలకు సేవ చేసిన గొప్ప మనిషి జటావత్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య కొనియాడారు. శుక్రవారం ఘంటసాల మండల పరిధిలోని తెలుగురావుపాలెం గ్రామంలో జటావత్ రెడ్డి 24వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత రెడ్డి అమర స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఎగరవేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాటూరు రామయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు నేత, మాజీ సర్పంచ్ గా పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిన వ్యక్తి రెడ్డియ్య అన్నారు. పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే వరకు పట్టుదలని విక్రమార్కుడిగా వ్యవహరించేవారన్నారు. అందుకే ఆయన ప్రజల మనిషి అని, మంచి పనులు చేసే వారు ప్రజల హదయాల్లో న స్థిరంగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వాకా రామచంద్రరావు. ఎండి.కరీముల్లా, మాజీ ఎంపీటీసీలు కాట్రగడ్డ శ్రీనివాస చక్రవర్తి, అత్తూరి సీతారామరాజు, నడికట్ల బిక్షమరాజు, కుమారుడు బాలాజీ నాయక్, కుటుంబసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో 'పల్లెబాట'

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని కష్ణాపురం గ్రామంలో శుక్రవారం పల్లెబాట కార్యక్రమంలో పామర్రు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మోటూరు వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ మంటాడ రాఘవులు , నాదెండ్ల సుబ్రహ్మణ్యం, గంటా సురేష్, జక్క శ్రీనివాస్‌రావు, లక్ష్మీనారాయణ, కొల్లూరు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ' నా సేన కోసం నా వంతు' ప్రారంభం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి ఆర్గానిక్ ప్రసాద్ సూచనల మేరకు మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో నా సేన కోసం నా వంతు కార్యక్రమం నిర్వహించారు. కష్ణా జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం పులిగడ్డ గ్రామంలో రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి మండలి దయాకర్ ఇంటి ప్రాంగణంలో నాకోసం నా వంతు కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జనసేన నాయకులు రాష్ట్ర బీసీ సంఘం నాయకులు చిలకలపూడి పాపారావు వికతి రాంబాబు పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ కొప్పిరెడ్డి సూర్యనారాయణ, మూర్తి బండి రెడ్డి, మల్లికార్జున్, ప్రోగ్రాం కమిటీ రాజా అంకాని మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : బండి

**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలంలోని గ్రామాలను నాలుగున్నరేళ్లు గాలికొదిలేసి భ్రష్టు పట్టించారని మచిలీపట్నం జనసేన ఇంచార్జి బండి రామక్రిష్ణ విమర్శించారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయని,రోడ్ల పరిస్తితి మరీ అధ్వాన్నంగా వుందన్నారు. పెదయాదర గ్రామానికీ మేము రూ. 3 లక్షల విలువైన వాటర్ ప్లాంట్ ఇస్తే దాన్ని నేటికీ బిగించకుండా, కరెంట్ పర్మిషన్ ఇవ్వకుండా సర్పంచ్ ను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్ర పరిస్తితి చూస్తే అప్పుల పాలు చేశారని, పోలవరం పూర్తి చేశారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గడ్డం రాజు,వంపుగడవల చౌదరి,గల్లా తిమోటి,సమీర్, ఉడుముల బుజ్జి,మైఖేల్ పాల్గొన్నారు.

# 'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

చల్లపల్లిలో...

గుడివాడలో...

**ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మండల పరిధిలోని నాదెళ్లవారిపాలెంలో శుక్రవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, గ్రామ పార్టీ అధ్యక్షులు మాతంగి. వేణు గారు, ఎంపీటీసీ సభ్యురాలు రాజులు పాటి అంకమ్మ , గ్రామ పెద్దలు నాదెళ్ల. నరసయ్య , తెలుగు యువత నాయకులు రాజులపాటి. జగదీష్, జంపాన వెంకటేష్, తాత అజయ్, జంపాన సాయి, వీరంకి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక 20వ వార్డు ఆర్‌టిసి కాలనీలో టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బాబు ష్యురిటి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పాల్గొన్నారు.

## పనితీరు మార్చుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా : జడ్‌పిటిసి

డాక్టర్‌తో మాట్లాడుతున్న జడ్‌పిటిసి

**ప్రజాశక్తి-కోడూరు :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది సక్రమంగా నడుచుకోవడం లేదని కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ దృష్టికి రావడంతో శుక్రవారం ఆయన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్య సిబ్బందితో యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా హాస్పిటల్ కు వచ్చిన రోగులతో సరైన పద్ధతితో నడుచుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారన్నారు. వృద్ధులు బిపి, షుగర్ తదితర వైద్య పరీక్షలు చేయమంటే అవసరం లేదని మందులు చేతిలో పెట్టి పంపిస్తున్నారని అలాగే దెబ్బలు తగిలిన రోగులు కట్టుకట్టమంటుంటే వారిని కూడా చిన్న చూపు చూస్తు కట్లు మీరే కట్టుకోండి అని కట్టు గుడ్డలు చేతిలో పెడుతున్నారని పలువురు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. మీ పద్ధతి ఇలాగే కొనసాగితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

## మీడియాపై దాడికి నిరసన

**ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పెడన ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ కొత్తగా నమోదైన ఓటర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కాగిత మాట్లాడుతూ గ్రామాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలా కృషి చేయాలని అన్నారు. అనంతరం మీడియా సంస్థలపై మీడియా ప్రతినిధులపై దాడిని ఖండిస్తూ గూడూరు ప్రధాన సెంటర్ నుండి చిన్న సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, నియోజకవర్గ పరిశీలకులు సాధరబోయిన ఏడుకొండలు, గోపి నాగబాబు, కాసగాని శ్రీనివాసరావు, ఎన్ ఏ బేగ్, దాసరి కరుణ జ్యోతి పాల్గొన్నారు.

## నేత్రదానంపై అభినందన

**ప్రజాశక్తి-ఘంటసాల :** మరణించిన తండ్రి నేత్రాలను దానం చేసి పలువురికి ఆదర్శనీయంగా నిలిచిన అడపా సుబ్బారావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అభినందించారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి అడపా సాయిబాబు తండ్రి సుబ్బారావు (72) గుండెపోటుతో గురువారం సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న అవనిగడ్డ విలేకరి పుట్టి శ్రీనివాసరావు నాగాయలంక గ్రామానికి చెందిన సుదర్శి మానవతా సేవా సంస్థ ప్రతినిధి తలశిల రఘుశేఖర్ కు సమాచారం ఇచ్చారు. దీంతో రఘుశేఖర్ మృతి చెందిన అడపా సుబ్బారావు కుమారులు సురేష్, సాయి బాబులకు ఫోన్ చేసి నేత్రదానం ఆవశ్యకత, ప్రాముఖ్యతను తెలియజేయడంతో కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి అంగీకరించారు. అడపా సాయిబాబు తండ్రి సుబ్బారావు ఆకస్మిక మరణం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శుక్రవారం సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భార్య నిర్మల, కుమారులు సురేష్, సాయి బాబు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ల ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఉదయం 6.01 నిముషాలకు ఆలయ కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు, చైర్మన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం హోమగుండ ప్రజ్వలన చేసి దీక్ష స్వాములకు దీక్ష గురుస్వామి సూరిబాబు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మాఘ శుద్ధ పౌర్ణమి కావడంతో మహిళలు అమ్మవారికి పెద్ద ఎత్తున పాల పొంగళ్లు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మునేటిలో కేశఖండన శాల, జల్లు స్నానం, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించారు. గ్రామ సర్పంచ్ పద్మకుమారి ఆధ్వర్యంలో గ్రామంలోనూ, ఆలయ పరిసరాల్లోనూ పారిశుధ్య పనులు నిర్వహించారు. నందిగామ ఏసిపి పర్యవేక్షణలో ఎస్ఐ రాంబాబు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు నుండి వచ్చిన దీక్ష స్వాములకు, యాత్రికులకు దేవస్థానం ఆధ్వర్యంలో మునేటి అవతల గల అమ్మవారి ఆడిటోరియంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


కల్యాణ మహోత్సవంలో ఉదయభాను దంపతులు

కల్యాణ మహోత్సవానికి హాజరైన యాత్రికులు

రమణీయం తిరుపతమ్మ కల్యాణం

పవిత్ర మున్నేటి తీరాన మాఘ మాస శుద్ధ నిండు పౌర్ణమి వెన్నెల్లో లక్షలాది మంది యాత్రికుల మధ్య శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కల్యాణం శుక్రవారం రాత్రి రమణీయంగా సాగింది.

ముందుగా ఆలయంలోని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఉత్సవమూర్తులను కళ్యాణ వేదిక మీదకు తీసుకువచ్చి వివిధ రకాల అలంకరణలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దంపతులు, కార్యనిర్వహణాధికారి కె.రమేష్‌నాయుడు దంపతులు, చైర్మన్ శ్రీనివాసరావు దంపతులు, అమ్మవారి, స్వామి వారి వంశీయులు కొల్లా రఘురామయ్య దంపతులు కళ్యాణ పీటలపై కూర్చుని సంప్రదాయ బద్ధంగా కల్యాణం జరిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారి, స్వామి వారికి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ కుమారి, ధర్మకర్తలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సిట్రోయెన్ సి3 ఎయిర్ క్రాస్ కారు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆటోమొబైల్ దిగ్గజం సిట్రోయెన్ సి3 ఎయిర్ క్రాస్ ఆటోమేటిక్ వెర్షన్ నూతన కారు నగర మార్కెట్లోకి విడుదలైంది. ఎనికేపాడులోని సిట్రోయెన్ కారు షోరూమ్‌లో శుక్రవారం సిట్రోయెన్ డీలర్ అనిల్ సాయి తేజ, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఓంకార్, ఏరియా సేల్స్ మేనేజర్ అనిరుధ్ కులకర్ణి, షోరూమ్ జనరల్ మేనేజర్ రత్న ఆనంద్ కారును విడుదల చేశారు. ఈ సందర్భంగా సేల్స్ మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ సిట్రోయెన్ సి3 ఎయిర్ క్రాస్ ఆటోమేటిక్ వెర్షన్ కారు విశేష ఆదరణ పొందిందన్నారు. ఆధునీకరించిన కారు కస్టమర్ల ఆదరాభిమానాలను చూరగొంటుందని తెలిపారు. ఈ నూతన సి3 ఎయిర్ క్రాస్ కారు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అసమాన్యమైన భద్రతా ఫీచర్లు, ఆకర్షణీయమైన డిజైన్, ఇందులో అత్యాధునిక 6 స్పీడ్ ఆటోమేటిక్‌తో 110 పిఎస్ పవర్, 205 ఎన్ఎం టార్క్, ప్రత్యేకతలు అన్నారు. కారు ప్రారంభ ధర రూ.12.84 లక్షలుగా నిర్ణయించారని తెలిపారు.

## జిఆర్‌టి హోటల్, రిసార్ట్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అత్యున్నత ప్రమాణాలతో కూడి విలాసవంతమైన జిఆర్‌టి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ను నగరంలోని ఎం.జి.రోడ్డు వై.వి.రావు హాస్పటల్ రోడ్డులో నూతనంగా నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిఆర్‌టి హోటల్స్ సీఈవో విక్రమ్ కోట తెలిపారు. ఎం.జి.రోడ్డులోని హోటల్ నందు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో ప్రారంభించిన హోటల్ మూడవది అన్నారు. ఇప్పటికే కాకినాడ, చెన్నయ్‌లో ఉన్నాయని, సరికొత్త అందాలతో రూపొందించామన్నారు. విశ్రాంతి ఆశించే అతిథుల అవసరాలకు తగిన విధంగా ఉన్నత శ్రేణి సేవలను అందించనున్నట్లు తెలిపారు. మైమరపించే ఆతిథ్యంతో పాటు విజయవాడకు ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలను కూడా అతిథులు పొందే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హోటల్‌లో 104 విలాసవంతమైన రూములలో బిజినెస్ క్లాస్ గదులు, గ్రాండ్ క్లబ్ గదులు, గ్రాండ్ క్లబ్ సిటీ వ్యూ గదులు, గ్రాండ్ క్లబ్ రివ్యూ గదులతో పాటు అత్యంత విలాసవంతమైన డీలక్స్ సూట్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటలూ తెరచి ఉంచే మల్టీ కుజీన్ రెస్టారెంట్‌లో ప్రతి ఒక్కరి అవసరాలకు అనుగుణంగా ఆహారాన్ని అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శాకాహార, మాంసాహార వంటకాలతో అన్ని సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## ఎర్రన్నాయుడుకు నివాళి

ప్రజాశక్తి-మైలవరం: టిడిపి నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జయంతిని టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎర్రన్నాయుడు అందించిన సేవలను కొనియాడారు.

## చక్కెర వినియోగంపై నియంత్రణ అవసరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: చక్కెర ఆరోగ్యానికి అనేక సమస్యలు కలిగిస్తుందని చక్కెరను నియంత్రించేందుకు బాదంతో కూడిన పదార్థాలు తీసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు ఉండవని ప్రముఖ న్యూట్రిషన్ కె.బాబు తెలిపారు. నగరంలోని మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. చక్కెరను నియంత్రించడం కోసం గ్లూటెన్ రహిత ఆల్మంట్ కేక్ ను తీసుకోవడంతో పాటు బాదంతో చేసిన పదార్థాలు కూడా తీసుకోవాలన్నారు. బాదం తీసుకోవడం వలనచక్కటి ఆరోగ్యంతో పాటు అన్ని విధాలుగా శ్రేయస్కరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా బాదంతో చేసిన కేకులు ఇటీవల చక్కెర సమస్యలు ఉన్న వారి కోసం అందిస్తున్నారని వాటిని తీసుకోవాలన్నారు. అలాగే అన్ని రకాలైన కూరగాయలు కూడా తీసుకోవాలన్నారు.

## సహజ జననంపై అవగాహన అవసరం

### ప్రముఖ గైనకాలజిస్ట్ రేఖా ప్రశాంత్ ప్రభ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: సహజ జననంపై మహిళలకు అవగాహన అవసరమని విజయవాడ అంకుర హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ రేఖా ప్రశాంత్ ప్రభ అన్నారు. సహజ జననం, సి-సెక్షన్ (సిజేరియన్)ల్లో ఉత్తమమైన మార్గం ఎంచుకోవడం, పరిగణించాల్సిన అంశాలకు సంబంధించి శుక్రవారం నగరంలోని హాస్పిటల్‌లో ఆమె మాట్లాడుతూ ప్రసవానికి సంబంధించిన సహజ జననం, సిజేరియన్ రెండు పద్ధతులు అనుకూల, ప్రతికూల ఫలితాలను కలిగి ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసవాలలో ఎక్కువ భాగం సహజంగా జననేంద్రియాల ప్రసవం ద్వారా సంభవిస్తాయని, అయినప్పటికీ, సి-సెక్షన్స్ రేటు ప్రపంచవ్యాప్తంగా క్రమంగా పెరుగుతోందని చెప్పారు. రెండు పద్ధతుల్లో ఒకటి ఎంచుకోవాల్సి వచ్చినప్పుడు తల్లి, బిడ్డ వైద్య పరిస్థితిని గమనించాల్సి ఉందన్నారు.

## సోనీ కారు ఏవీ రిసీవర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సోనీ సంస్థ నుండి సరికొత్తగా కారు ఏవీ రిసీవర్‌లను నగర మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ షోరూమ్ మేనేజర్ కె.ఈశ్వర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సోనీ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కారు ఏవీ, రిసీవర్‌లతో ఎక్స్ 8500 పరికరాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. కారు వినియోగదారులకు వ్యక్తిగత దృశ్య, ఆడియో అనుభవానికి సరిపోయేవిధంగా రూపొందించారని తెలిపారు. ఈ కొత్త మోడల్ మెరుగైన దృశ్య, ఆడియో పనితీరుని చక్కగా అందిస్తుందన్నారు. అత్యాధునిక ఫీచర్లతో టిల్ట్, స్వివెల్ మెకానిజంతో కూడిన హెచ్‌డి స్క్రీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-కంచికచర్ల: మౌలిక సదుపాయాల కల్పన ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం సందర్భంగా ఒక్కో సచివాలయానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయల నిధులు ఖర్చుకు శుక్రవారం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం పర్యటన సందర్భంగా వచ్చిన సమస్యలు గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మలిక్ బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లికార్జునరావు, నాయకులు పరిటాల రాము, సర్పంచ్ పేరం నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దస్తకార్ బజార్ ఎగ్జిబిషన్ ప్రారంభం

## ఒకే వేదికపై 20 రాష్ట్రాల కళా వస్తువులు

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ప్రశాంతి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: వివిధ రాష్ట్రాలకు చెందిన విభిన్న హస్తకళా రూపాలు అదరహో అనేలా అనుభూతి కలిగిస్తున్నాయని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'దస్తకార్ క్రాఫ్ట్ బజార్'ను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ దస్తకార్ బజార్ సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుందన్నారు. దేశంలోని 20 రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంత పారిశ్రామికవేత్తల చేతులతో రూపుదిద్దుకున్న హస్త కళా సంపద కనువిందు చేస్తున్నాయన్నారు. గృహాలంకరణ మాత్రమే కాకుండా చిన్నపిల్లలకు ఎంతో సంతోషాన్నిచ్చే ఎన్నో ఆట వస్తువులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్‌పర్సన్ ఎస్.రంజన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ వరకు నిర్వహించే ప్రదర్శనలో సంగీత వాయిద్యాలు, దేశీయ నేత కార్మికులు తయారు చేసిన ఉత్పత్తులను దస్తకార్ బజార్లో ఏర్పాటు చేయడంతో పాటు డప్పు, డాలు, జానపద నృత్య ప్రదర్శన నగరవాసులకు కనువిందు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ బి.సుజాత, సభ్యులు జి.రష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.